**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల  మంగళవారం 24 డిసెంబర్ 2024  పేజీలు : 6 వెల : 2.00


# వరుసగా మూడో రోజు భూకంపం

## ప్రకాశం జిల్లాలో టెన్షన్ టెన్షన్.. అసలు ఆ ఊళ్లో ఏం జరుగుతోంది..?




**మన వార్త** ఏపీలోని ప్రకాశం జిల్లాలో భూకంపం ఆ జిల్లా వాసులను బెంబేలెత్తిస్తోంది. ఒకటి కాదు రెండు కాదు మూడు రోజుల నుంచి ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాల్లో భూమి కంపిస్తుండటంతో జనం భయంతో వణికిపోతున్నారు.ఎప్పుడు ఏం జరుగుతుందోనని క్షణక్షణం టెన్షన్‌తో జీవనం సాగిస్తున్నారు.ఇక్కడ మరో విషయం ఏంటంటే.. మూడు రోజులుగా ప్రకాశం జిల్లాలోని ఒకే ప్రాంతంలో.. ముండ్లమూరులో వరుస భూ ప్రకంపనలు చోటుచేసుకున్నాయి. దీంతో ఈ ఊళ్లో జనానికి టెన్షన్‌తో ముచ్చెమటలు పడుతున్న పరిస్థితి. ఇవాళ(డిసెంబర్ 23, 2024) కూడా ఈ ఊరిలో భూమి కంపించింది. వరుసగా మూడో రోజు కంపించడంతో టెన్షన్ అంతకంతకూ పెరిగిపోతోంది. సోమవారం ఉదయం 10.35 గంటల సమయంలో భూమి కంపించింది.కొన్ని రోజుల క్రితమే ఏపీ, తెలంగాణలోని చాలా ప్రాంతాల్లో భూమి కంపించిన సంగతి తెలిసిందే. డిసెంబర్ 4న ఉదయం 7 గంటల సమయంలో ఖమ్మం, భద్రాద్రి, వరంగల్, హైదరాబాద్, విజయవాడ, జగ్గయ్యపేట, రంగారెడ్డి, కృష్ణా జిల్లాల్లో భూమి కొన్ని సెకన్ల పాటు కంపించింది. ఈ పరిణామంతో జనం ఉలిక్కిపడి భయంతో వణికిపోతూ ఇళ్లలో నుంచి బయటకు పరుగులు తీశారు. 2 నుంచి 5 సెకన్ల పాటు భూమి కంపించింది.భూకంప తీవ్రత విషయానికొస్తే.. రిక్టర్ స్కేల్? పై 5.3గా నమోదైంది. ఉదయం 7.27కి భూప్రకంపనలు మొదలైనట్లు కొన్ని ప్రాంతాల్లోని సీసీ ఫుటేజీలతో స్పష్టమైంది. ములుగు జిల్లా ఐలాపూర్ కేంద్రంగా భూకంపం సంభవించింది. తెలంగాణ వ్యాప్తంగా భూకంపం రిక్టర్ స్కేల్?పై 5.3 నమోదు కాగా, మూడు సెకన్లు భూమి కంపించినట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది.

# 5, 8వ తరగతులకు పబ్లిక్ ఎగ్జామ్స్

## ఫెయిల్ అయితే మళ్లీ అవే తరగతులు చదవాలి




**మన వార్త** టెన్త్, ఇంటర్ లో పబ్లిక్ ఎక్జామ్స్ వలన విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఎంత టెన్షన్ ఉంటుందో ప్రత్యక్షంగా చూస్తూనే ఉన్నాం. ఇప్పుడు ఆ పబ్లిక్ ఎగ్జామ్స్ ఫీవర్ 5, 8వ తరగతి విద్యార్థులకు కూడా మొదలు కానుంది.కేంద్ర ప్రభుత్వం ఎడ్యుకేషన్ పాలసీలో కీలక మార్పులకు తీసుకొచ్చింది. 5, 8వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో నో డిటెన్షన్ పాలసీని రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. అందులో భాగంగా విద్యాహక్కు చట్టానికి సవరణలు చేసింది. నూతనంగా తీసుకొచ్చిన పాలసీతో కేంద్రీయ విద్యాలయాలలో విద్యావిధానంలో రానున్న మార్పులు:గతంలో ఉన్న నో డిటెన్షన్ పాలసీని రద్దు చేసినట్లు కేంద్ర విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది.ఈ విధానం ప్రకారం 5, 8 తరగతిలో ఫెయిల్ అయితే ఫెయిల్ అయినట్లే.ఫెయిల్ అయిన విద్యార్థులకు మరో రెండు నెలల్లో సప్లమెంటరీ పరీక్షలు నిర్వహిస్తారు.సప్లమెంటరీ పరీక్షల్లో పాసైతే విద్యార్థులను పైతరగతులకు అనుమతిస్తారు.సప్లమెంటరీ పరీక్షల్లో ఫెయిల్ అయితే మళ్లీ అవే తరగతుల్లోనే కొనసాగాల్సి ఉంటుంది.విద్యార్థులు ఫెయిల్ అయినా కూడా 8వ తరగతి వరకు స్కూల్ నుండి తొలగించరాదు.ఈ నిర్ణయం 3 వేల కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థలకు వర్తిస్తుంది.కేంద్రీయ విద్యాలయం, నవోదయ విద్యాలయం, సైనిక్ స్కూల్స్ మొదలైన విద్యా సంస్థలకు వర్తిస్తాయి.2019 విద్యాహక్కు చట్టంలో మార్పులు చేస్తూ ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది

## సైబర్ నేరానికి సాఫ్ట్ వేర్ ఉద్యోగి బలి.... 12 కోట్లు కొల్లగొట్టిన కేటుగాళ్లు...



**మన వార్త** ఇటీవల సైబర్ నేరగాళ్లు రెచ్చిపోతున్నారు. అమాయకులను టార్గెట్ చేసి కోట్లు కొల్లగొడుతున్నారు. అమాయకులే కాక సాఫ్ట్ వేర్ ఉద్యోగులు సైతం సైబర్ నేరగాళ్ల వలలో పడటం గమనార్హం.ఈ నేపథ్యంలోనే బెంగుళూరుకు చెందిన ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగి సైబర్ నేరానికి బలి అయ్యాడు. డిజిటల్ అరెస్ట్ పేరుతో ఆ ఉద్యోగిని మోసగించి.. దాదాపు 12 కోట్లు కాజేశారు. ఇటీవల ఓ సాఫ్ట్ వేర్ ఉద్యోగికి డిజిటల్ అరెస్ట్ పేరుతో ఓ కాల్ వచ్చింది.మనీ లాండరింగ్ కేసులో చిక్కుకున్నావని.. కేసు నుంచి బయటపడాలంటే డబ్బులు పంపాలని బెదిరింపులకు గురి చేశారు. దీంతో భయభ్రాంతులకు గురైనా ఆ ఉద్యోగి.. 17 రోజుల్లో దాదాపు 12 కోట్లు బదిలీ చేశాడు. మళ్లీ ఫోన్ చేసి డబ్బులు డిమాండ్ చేయడంతో మోసపోయానని గుర్తించిన ఆ టెకీ పోలీసులను ఆశ్రయించాడు. దీంతో పోలీసులు సైబర్ నేరం కింద కేసు నమోదు ధర్యాప్తు చేపట్టారు.

# సంధ్య థియేటర్ బాధిత కుటుంబానికి

## రూ. 50 లక్షల చెక్కు ఇచ్చిన పుష్ప2 నిర్మాత




**మన వార్త** సంధ్య థియేటర్ ఘటన బాధిత కుటుంబానికి పుష్ప నిర్మాత నవీన్ యేర్నేని రూ. 50 లక్షల చెక్కును అందజేశారు. కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీ తేజ్ ను మంత్రి కోమటి రెడ్డితో కలిసి నిర్మాత నవీన్ యేర్నేని పరామర్శించారు.50 లక్షల చెక్కును మృతి చెందిన రేవతి భర్త భాస్కర్ కు అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి కోమటి రెడ్డి.. ఈ విషయాన్ని ఇక రాజకీయం చేయవద్దని సూచించారు. సినిమా హెూరోల ఇండ్లపై దాడులు చేయకూడని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బాబు పరిస్థితి అంతంత మాత్రంగానే ఉందని దేవుడి దయవల్ల త్వరగా కోలుకోవాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నట్లు మంత్రి తెలిపారు. సినిమా ఇండస్ట్రీ ఎక్కడికి వెళ్లడం లేదని అన్ని పుకార్లు ఎవరు నమ్మొద్దని మంత్రి స్పష్టం చేశారు..ఎవరి పైనా దాడులు చేసినా చట్టం ఊరుకోదని కఠిన చర్యలు తప్పవని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరించారు. ప్రతిపక్షాలు అనవసరం రాద్ధాంతా చేయొద్దన్నారు.సికింద్రాబాద్ సంధ్య థియేటర్ దగ్గర డిసెంబర్ 4న రాత్రి పుష్ప 2 ప్రీమియర్ షోకు అల్లు అర్జున్ రావడం వల్ల తొక్కిసలాట జరిగిన సంగతి తెలిసిందే..ఈ ఘటనలో సినిమాకు వచ్చిన రేవతి అనే మహిళ మృతి చెందగా ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డారు. గత 18 రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.తొక్కిసలాట ఘటన కేసులో ఏ11గా ఉన్న అల్లు అర్జున్ ను పోలీసులు అరెస్ట్ చేశారు.ప్రస్తుతం బెయిల్ పై బయట ఉన్నారు.

# తెలంగాణలో చికెన్ గున్యా కేసులు

## ప్రజలు బేజారు..




**మన వార్త** చికెన్ గున్యా కేసులు పెరుగుతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల విడుదల చేసిన రిపోర్టులో వెల్లడించింది.2018 నుండి 2024 మధ్య చికెన్ గున్యా కేసులు పెరిగాయని తెలిపింది.తెలంగాణాలో చికెన్ గున్యా కేసుల సంఖ్య గణనీయంగా పెరిగిందని తెలిపింది డబ్ల్యూహెచ్ఓ. అయితే.. తెలంగాణలో గత మూడేళ్ళుగా కాస్త తగ్గుముఖం పట్టిన కేసులు ఈ ఏడాది గణనీయంగా పెరిగినట్లు తెలిపింది. ఏపీ, తమిళనాడు, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్ వంటి ఇతర రాష్ట్రాల్లో కూడా చికెన్ గున్యా కేసులు గానీయంగా పెరిగాయని తెలిపింది డబ్ల్యూహెచ్ఓ.తెలంగాణాలో గత ఏడాది కేవలం 10 కేసులే నమోదు కాగా.. ఈ ఏడాది 480 కేసులు నమోదైనట్లు తెలిపింది. 2020లో 20గా ఉన్న చికెన్ గున్యా కేసుల సంఖ్య 2024లో 480కి చేరింది. 2018లో తెలంగాణ వ్యాప్తంగా 500 చికెన్ గున్యా కేసులు నమోదు కాగా.. 2019లో 1000కి చేరింది. అయితే.. ఆ తర్వాతి మూడేళ్ళలో కేసుల సంఖ్య బాగా తగ్గినట్లు తెలుస్తోంది.ఈ క్రమంలో చికెన్ గున్యా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. దోమలను నిర్లక్ష్యం చేయద్దని హెచ్చరిస్తున్నారు విద్యాశాఖ అధికారులు. చికెన్ గున్యా సోకితే లక్షణాలు తీవ్రంగా ఉంటాయని.. ఒక్కోసారి నెలల తరబడి ఉండే ఛాన్స్ ఉందని తెలిపారు అధికారులు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


# భార్య చేసిన అప్పు

## భర్త ప్రాణం తీసింది..





భార్య చేసిన అప్పు భర్త ప్రాణాల మీదకు తెచ్చింది. అప్పు తీర్చకపోతే ఇంటికి తాళం వేస్తానని డబ్బులు ఇచ్చిన వ్యక్తి బెదిరించడాన్ని అవమానంగా భావించిన హెల్త్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగి ఆత్మహత్య చేసుకున్నాడు.ఈ ఘటన నాగర్‌కర్నూల్ జిల్లా తాడూరు మండలంలో ఆదివారం జరిగింది. మండలంలోని ఏటిదరిపల్లికి చెందిన గున్న ముత్యాలు (55) జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో అటెండర్‌గా పనిచేస్తున్నాడు. అతడి భార్య రజిత గతంలో తెలిసిన వ్యక్తి వద్ద రూ.1.50 లక్షలు అప్పు తీసుకుంది. ఆ డబ్బులు చెల్లించాలని అప్పు ఇచ్చిన వ్యక్తి ఒత్తిడి పెంచాడు.ఇంటికి వెళ్లి తాళం వేస్తానని హెచ్చరించాడు. దీంతో మనస్తాపానికి గురైన ముత్యాలు ఉరి వేసుకున్నాడు. కొద్దిసేపటి తర్వాత గమనించిన చుట్టుపక్కల వారు ముత్యాలును జిల్లా జనరల్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ ట్రీట్‌మెంట్ తీసుకుంటూ ఆదివారం ఉదయం చనిపోయాడు. మృతుడి తల్లి అంజనమ్మ ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

### మంచిమాట

గొంతు పెంచడం కాదు
నీ మాట విలువ పెంచుకో. వాన
చినుకులకే తప్ప, ఉరుములకు
పంటలు పండవు.

# ప్లాస్టిక్ వాడకంపై జరిమానా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 23 వార్తలు మనవార్త ప్రతినిధి (జక్కుల సంపత్ కుమార్)** కొత్తగూడెం మున్సిపల్ పరిధిలో కమిషనర్ టి. శేషాంజన్ స్వామి ఆదేశానుసారం శానిటరీ ఇన్స్పెక్టర్లు వీరభద్రచారి, అశోక్, పొల్యూషన్ కంట్రోల్ ఏఈ అజయ్ కలిసి ప్లాస్టిక్ వాడకంపై పలు దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు పాటించని పలువురికి రూ. 2వేల జరిమానా విధించారు. షాపుల యజమానులు.. కస్టమర్లు అందరూ బట్ట సంచులను వెంట తెచ్చుకోవాలని షాపు ముందు బోర్డులు పెట్టాలని వారు సూచించారు.

## క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కవ్వంపల్లి



**ఇల్లంతకుంట డిసెంబర్: 23 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే క్రికెట్ కప్ టోర్నమెంట్ ను ముఖ్య అతిథిగా హాజరై సోమవారం మానకొండూరు శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు.క్రీడల పట్ల యువత ఆసక్తి పెంచుకోవాలని,అనంతరం క్రీడాకారులను పరిచయం చేసుకొని సరదాగా క్రికెట్ ఆడి క్రీడాకారులలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూంపెల్లి రాఘవరెడ్డి,మాజీ ఎంపిపిలు వూట్కూరి వెంకట రమణారెడ్డి,అయిలయ్య యాదవ్,కోఆపరేటివ్ మాజీ అధ్యక్షులు ఐ రెడ్డి మహేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్,మాజీ సర్పంచుల పోరం అధ్యక్షుడు చల్ల నారాయణ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుల వెంకటి,బాల పోచయ్య,ఒగ్గు రమేష్,అంతగిరి వినయ్ కుమార్,అమర్,మామిడి సంజీవ్,బాలరాజ్,స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు మామిడి రాజు,మండల క్రీడాకారులు,యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సెంట్రల్ వర్క్ షాప్ సొసైటీ ఎన్నికల్లో అభ్యర్థి విజయకేతనం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 23 (మన వార్తా ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**సింగరేణికి చెందిన కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలోని సెంట్రల్ వర్క్ షాప్ ఉద్యోగుల సహకార పొదుపు సంఘం ఎన్నికలు సోమవారం జరిగాయి. హెూరాహెూరీగా జరిగిన ఈ ఎన్నికల్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ( ఈ బి జి కె స్) అభ్యర్థిగా వేముల శైలేష్ కిరణ్ పోటీలో నిలిచారు. అందరి అంచనాలకు మించి ఎన్నికల్లో %బదీ+ఖా% అభ్యర్థి అత్యధిక మెజార్టీతో సొసైటీ డైరెక్టర్ గా ఎన్నికయ్యారు. వర్క్ షాప్ క్రెడిట్ సొసైటీ డ్కెరెక్టర్ గా ఎన్నిక్కై గులాబీ జెండాను రెపరెపలాడించిన శైలేష్ కిరణ్ ను రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అభినందించారు. ఉద్యోగుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా వారికి సొసైటీ ద్వారా మెరుగైన సేవలు అందించాలని ఎంపీ రవిచంద్ర కోరారు.

## గణిత శాస్త్రవేత్త శ్రీ రామనుజన్ జయంతి



**శంకరపట్నం:డిసెంబర్ 23(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)** శంకరపట్నం మండలం మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం గణిత శాస్త్రవేత్త శ్రీ రామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ గణిత మేళ ను ప్రారంభించారు. ఈ మేళలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తయారుచేసిన పలు ఎక్సహిబిట్లు,మోడళ్లు ప్రదర్శించారు. గణిత ప్రతిజ్ఞ,క్విజ్,గణిత పజిల్స్,గణితం నకు సంబంధించిన వివిధ రకాల విశేషాలు ప్రదర్శించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు నీరజ మాట్లాడుతూ.. విద్యార్థిని విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శన పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. కృషి చేసిన ఉపాధ్యాయులకు అభినందనలు తెలియచేసారు. గణిత శాస్త్రవేత్త రామానుజన్ చిత్రపటానికి ఘనంగా నివాళులు సమర్పించారు. శ్రీ రామానుజన్ గొప్పతనాన్ని, గణితం యొక్క ప్రాధాన్యతను వివరించారు. పాఠశాల గణిత ఉపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి,లక్ష్మి ఉపాధ్యాయులను శాలువాతో సత్కరించారు.

## కెయూ లో పీహెచ్డీ లా లొల్లి



**హనుమకొండ జిల్లా డిసెంబర్ 23(మనవార్త ప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్)**: కాకతీయం యూనివర్సిటీ 2021-2022నోటిఫికేషన్ లో సీట్లు తక్కువగా చూపించి దాదాపు రెండు సంవత్సరాల తరువాత ఉన్న సీట్లను పెంచి రిటైర్ ఐన వాళ్లకు గైడ్ షిలు ఇచ్చి ఎటువంటి సప్లిమెంటరీ నోటిఫికేషన్ లేకుండా మిగతా అభ్యర్థులకు అన్యాయం చేశారాని కాకతీయ యూనివర్సిటీ లో పీహెచ్డీ అభ్యర్థులు ఆందోళన చేశారు రిజిస్ట్రార్ మల్లారెడ్డి గారితో ఆందోళన కు దిగారు ఈ సందర్భంగా మాకు న్యాయం చేయాలని కోరుతూ పీహెచ్డీఅభ్యర్థులు మంద నరేష్,సోరుపాక అనిల్ , మలోతు తిరుపతి నాయక్ వి సి ఛాంబర్ లో ఆమరణ నిరాహారదీక్షకు కూర్చోవడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న పోలీస్ లు వీసీ రిజిస్ట్రార్ లు అభ్యర్థులతో మాట్లాడుతూ పీహెచ్డీ అభ్యర్థులకు న్యాయంచేయాలనీ ఉన్నత విద్యాశాఖ అధికారులకు లేఖ రాశమని, త్వరలోనే మీకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు అనంతరం యూనివర్సిటీ పోలీస్ లు స్టేషన్ కి తరలించి సొంత పూచికాతుపైన విడుదల చేయడం జరిగింది. మద్దతూ తెలిపిన కెయూ విద్యార్థి సంఘాలు.

# బాధితులకు సత్వర న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం



**-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 23 ఫిర్యాదులు స్వీకరణ..**
**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్..**

**వేములవాడ, డిసెంబర్ 23 (మన వార్త ప్రతినిధి నందు రావు):** ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం10:00 గంటల నుండి 03:00 గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమావారం గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తున్నామని,అందులో భాగంగా ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం, నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు, నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.


## ప్రజావాణి కి 175 దరఖాస్తులు ప్రజావాణి అర్జీల పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలి

**– జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య..**



**హనుమకొండజిల్లా డిసెంబర్23(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్)**: వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఆయా శాఖల జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వివిధ సమస్యలపై ప్రజలు అందించిన ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ ప్రావీణ్య స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 175 దరఖాస్తులు కలెక్టర్ కు అందజేశారు. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన క్లాత్ బ్యాగులను పరిశీలించి సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, హన్మకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, సి పి ఓ సత్యనారాయణ రెడ్డి ఇతర జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ అవార్డు గ్రహీత అందె భాస్కర్ కి సన్మానం



**హుజూర్ నగర్ డిసెంబర్ 23 మన వార్త** భారత ప్రభుత్వం ప్రకటించిన ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారం అందుకున్న ప్రముఖ అంతర్ జాతీయ డప్పు కళాకారుడు అందె భాస్కర్ ను సోమవారం గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ మాదిగ జేఏసి జిల్లా ప్రధాన కార్యదర్శి రామ్ సైదులు, హుజూర్ నగర్ బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్ మాట్లాడుతూ వెలివాడలో పుట్టిన డప్పుకు ప్రతిష్టాత్మక ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కారం అందె భాస్కర్ అందుకోవడం డప్పుకు దక్కిన గౌరవం అన్నారు. డప్పును ప్రపంచ వేదిక మీద పరిచయం చేయాలనే ఆశయంతో డప్పు పుట్టుక దాని చరిత్ర మీద పీహెచ్డీ చేసి డాక్టరేట్ పొందారని అన్నారు. కేంద్ర సంగీత అకాడమీ 1954 లో ఏర్పడిన నాటి నుండి అనేక రకమైన వాయిద్య కారులకు ఈ అవార్డ్ లభించిన డప్పు వాయుధ్యానికి మాత్రం భాస్కర్ కృషి వలనే వచ్చిందన్నారు. డప్పు ఒక్క మాదిగ కులానికే సంబంధించిది కాదని మానవ పుట్టక చావు వరకు ఎనలేని పాత్ర కలిగిందన్నారు. తన గురువు కుంపటి సూర్య భగవంతం ఆశయాలను ముందుకు నడిపిస్తూ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్టాల్లో అనేక మంది యువకులకు,ఉచితంగా డప్పు వాయిద్యాన్ని నెరిపిస్తూ వేలాది మంది కళాకారులను తయారు చేశారన్నారు. అంటరానిదిగా ముద్ర పడిన డప్పుకు అరుదైన గుర్తింపు తీసుకు వచ్చిన అందె భాస్కర్ కు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ పిడమర్తి అంజి, మాజీ సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, అమరవరపు సతీష్,వాసవి క్లబ్ జిలకర రామస్వామి,సోషల్ మీడియా బచ్చలకూరి నాగశేఖర్,తక్కెల నాగార్జున,రణపంగ శ్రవణ్ రామ్ మధు,నందిపాటి నరహరి,కితవారీగూడెం అంబేద్కర్ యూత్ పిడమర్తి సాయి,గోపాల్ దాసు హుస్సేన్,శ్రీకాంత్,సాయి,సందీప్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## పేరు కొరకు చక్కర్లు కొడుతున్న ఫ్లై ఓవర్ బ్రిడ్జి...



**జహీరాబాద్, డిసెంబర్ 23 (మన వార్తా)**: ప్రజా సౌకర్యాలు, అవసరాల నిమిత్తం కేంద్ర, రాష్ట ప్రభుత్వాలు కొత్త నిర్మాణాలు, కట్టడాలు చేపడుతుంటాయి. అందులో భాగంగా చేపట్టిన సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ కేంద్రంలో జాతీయ రహదారి 65, రైల్వే ట్రాక్ గేటు పై నుండి ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం దాదాపుగా పూర్తి కావస్తుంది. తుది మెరుగులతో ఫ్లై ఓవర్ బ్రిడ్జి ప్రారంభోత్సవానికి సిద్ధమవుతుంది. ఈ సందర్భంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి కి వారి అభిమాన రాజకీయ నాయకుడి పేరు పెట్టాలని ఓ సామాజిక వర్గం యువకులు కోరుతున్నారు. బ్రిడ్జి కి తమ నాయకుడి పేరును పెట్టాలని అధికార పార్టీ కి చెందిన స్థానిక నాయకులకు వినతి పత్రాలు ఇచ్చారు. ఇంకో వర్గానికి చెందిన మరి కొందరు యువ నాయకులు ఫ్లై ఓవర్ బ్రిడ్జి కి తెలంగాణ అమర వీరుల పేరు పెట్టాలని కోరుతున్నారు. అసలు బ్రిడ్జి కి పేరు పెట్టాల్సిన అవసరం తప్పని సరి అయితే, ప్రజల సంక్షేమం కొరకు తమ జీవితాలను త్యాగం చేసిన మహనీయుల పేరు పెట్టాలని, ఈ తరం రాజకీయా నాయకుల్లో ప్రజా నాయకులు ఎవరూ లేరని, ప్రస్తుతం రాజకీయాల్లో ఉన్న అత్యాధికుల్లో తమ స్వార్థ సంపాదన కొరకు, తమ అక్రమ ఆస్తులను కాపాడుకోవడానికే రాజకీయాల్లో వస్తున్నారని విమర్శిస్తున్నారు. అలాంటి రాజకీయ నాయకుల పేర్లు శాశ్వత నిర్మాణాలకు ఆపాదిస్తే సభ్య సమాజం హర్షించదని పేర్కొంటున్నారు. ప్రభుత్వం సుధీర్ఘ ఆలోచనతో బ్రిడ్జి కి మహనీయుల పేరే పెట్టాలని, లేదంటే రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పేరు సరిపోతుందని అంటున్నారు.

## కేరళ మోడల్ హైస్కూల్లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు..




**ఇల్లంతకుంట డిసెంబర్: 23 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని కేరళ మోడల్ హై స్కూల్ లో సోమవారం జాతీయ గణిత దినోత్సవం,గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో క్విజ్,సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఉల్లాసాన్ని కలిగించే గణిత శాస్త్ర ఆటలు నిర్వహించారు. ఉత్తమ ప్రదర్శన చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ కుమార్ మాట్లాడుతూ నేడు సాంప్రదాయక,క్వాంటం భౌతిక శాస్త్రంలోని స్ట్రింగ్ థియరీ,బ్లాక్ హెూల్స్,విశ్వా ఆవిర్భావం వంటి తదితర శాస్త్రీయ అంశాల్లో రామానుజన్ గణిత పరిశోధనలు ఉపయోగపడటం ప్రతి భారతీయుడు గర్వించదగ్గ విషయమన్నారు. అనంతరం శ్రీనివాసరామానుజన్ జీవిత చరిత్ర, గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. గణితాన్ని నేర్చుకోవడం పట్ల సానుకూల దృక్పథాన్ని ప్రేరేపించడానికి,ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలు చేపట్టబడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్రెడ్డి,బిన్సీ,బాలకృష్ణ,బిజూ,రాజేందర్,ఏబిన్,మహేందర్,అర్గిల్,నిరంజన్,నయనా,జ్యోషియా,రేణుక లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతన్న ప్రకృతి మీద ఆధారపడతాడు ప్రభుత్వాల మీద కాదు



**-రైతు దేశానికి వెన్నుముక..**
**-హుజూర్ నగర్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి..**
**హుజూర్ నగర్ డిసెంబర్ 23 మన వార్త**

దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల దేశానికి అన్నం పెట్టే అన్నదాతల జీవితాలకు భరోసా లేకుండా పోయే పరిస్థితి దాపరించిందని హుజూర్ నగర్ మాజీ జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి వాపోయారు రైతు దినోత్సవం (రైతు దివాస్) సందర్భంగా హుజూర్ నగర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశాన్ని రక్షించే జవాన్లకు ఎంత ప్రాముఖ్యత ఉందో దేశానికి అన్నం పెట్టే రైతన్నకు కూడా అంతే ప్రాముఖ్యత ఉందని అందుకే జై జవాన్ జై కిసాన్ అనే నినాదం యావత్ భారతావనిలో వినిపిస్తుందని గుర్తు చేశారు దేశానికి వెన్నుముక రైతులే అని కాబట్టి రైతు కుటుంబం నుంచి వచ్చిన భారత మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ రైతాంగానికి చేసిన సేవలకు గుర్తుగా వారి జన్మదినమైన డిసెంబర్ 23న యావత్ భారతదేశం రైతు దినోత్సవంగా జరుపుకుంటుందన్నారు చరణ్ సింగ్ పోరాట ఫలితంగా దేశంలో జమిందార్ వ్యవస్థ రద్దయి కౌలుదారు చట్టం అమల్లోకి వచ్చింది అని రైతులకు బ్యాంకులు రుణాలు ఇచ్చే విధానం కూడా ప్రవేశపెట్టబడిందని పేర్కొన్నారు రైతుల గురించి వ్యవసాయ రంగం గురించి అంతగా ఆలోచించింది చౌదరి చరణ్ సింగ్ తర్వాత ఉద్యమ నేత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ రే అని అన్నారు అందుకే రైతుల కోసం 24 గంటల కరెంటు రైతుబంధు రైతు బీమా భూమిశిస్తూ రద్దు రైతుల ట్రాక్టర్ల పై టాక్స్ రద్దు రైతుల పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేయడం వంటి విప్లవాత్మకమైన సంక్షేమ పథకాలకు నాంది పలికారన్నారు అందుకే మాజీ ప్రధానిచౌదరి చరణ్ సింగ్ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు బాంధవులుగా కీర్తించబడుతున్నారన్నారు.

# లియాఫీ నాయకుల పరామర్శ



**శాయంపేట మన వార్త (డిసెంబర్ 23)**హౌశాయంపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్, ఎల్ఐసి సీఎం క్లబ్ మెంబర్హౌ కోమటి వీరస్వామి ప్రథమ సంవత్సరిక కార్యక్రమం సోమవారం ఆయన స్వగృహంలో జరిగింది. ఈ కార్యక్రమానికి లియాఫీహౌపరకాల శాఖ అధ్యక్షులు బూర బాబు, గౌరవ అధ్యక్షులు ఆకుల రవీందర్, డివిజన్ ఉపాధ్యక్షులు దేశిని రాజేశం గౌడ్, బ్రాంచ్ కోశాధికారి ఏ. శ్రీనివాస్, సెక్రెటరీ పింగళి దేవేందర్ రెడ్డి, కుమారస్వామి, రాజేశ్వరరావు,హౌ లియాపి 2924/2000 బ్రాంచ్ అధ్యక్షులు వేముల కుమారస్వామి, జాయింట్ సెక్రెటరీహౌ నామాల రమేష్, గ్రామ పెద్దలు బాసాని లక్ష్మీనారాయణహౌసందర్శించి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## జీ కే ఎఫ్ ఆగ్రోఫారెస్ట్రీ ఆధ్వర్యంలో ఆదర్శరైతులకు సన్మానం



**(బూర్గంపాడు/మనవార్త 23, డిసెంబర్, 24)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం అంజనాపురం గ్రామంలోగల,జీ.కే.ఎఫ్ ఆగ్రో ఫారెస్ట్రీనర్సరీ నందు జాతీయరైతు దినోత్సవం సందర్భంగా ఆదర్శరైతులైన సుబ్బిరామి రెడ్డి మరియు గాదేనర్సిరెడ్డి ,సక్రం,లక్ష్మి ,రజియాలనుసన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆదర్శ రైతు నర్సిరెడ్డిమాట్లాడుతూ, రైతు కుటుంబం నుంచి వచ్చిన చరణ్ సింగ్‌ని స్మరించుకుంటూ, తను రైతులకు చేసిన సేవలకుగాను ఆయన జన్మదినం డిసెంబర్ 23న కిసాన్ దివస్ జాతీయ రైతుదినోత్సవంగా భారత దేశంలో ప్రతిరైతు ప్రతిసంవత్సరం జరుపుకుంటున్నామని, రైతు లేనిదే రాష్ట్రం లేదు , రైతే దేశానికి వెన్నుముక, రైతు అహర్నిశలు కష్టపడితే తప్ప మనంతినే కంచంలోకి అన్నం రాదు అని ఈ రోజు ప్రపంచవ్యాప్తంగా కడుపు నిండా అన్నం తింటున్నామంటే అది రైతుల వల్లే సాధ్యమవుతుంది అని, దేశాన్ని రక్షించే జవానులకు ఎంత ప్రాముఖ్యత ఉందో పట్టెడన్నం పెట్టే రైతన్నలకు కూడా అంతే ప్రాముఖ్యత ఉంది, అని అందుకే జైజవాన్ జైకిసాన్ అనే నినాదం యావత్ భారతవనిలో వినిపిస్తుంది అని రైతుగురించి కొనియాడారు. ప్రస్తుతం దేశంలో మరియు రాష్ట్రంలో రైతు గురించి మరిన్ని ప్రోత్సాహక పథకాలను ప్రవేశపెట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు రజియా,లలిత ఆగ్రోఫారెస్ట్రీబృందం సభ్యులు మరియు ఇతరరైతులు పాల్గొన్నారు.

# బూత్ కమిటీల ఎన్నిక



**శాయంపేట మనవార్త (డిసెంబర్ 23)** సంస్థాగత ఎన్నికల్లో భాగంగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందపట్ల కీర్తి రెడ్డి ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిశిధర్ రెడ్డి పిలుపుమేరకు శాయంపేట మండల కేంద్రంలో బూత్ కమిటీలను 305,306,307,309 బూత్ లలో మండల ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగిందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంస్థగత జిల్లా ఎన్నికల రిటర్న్ సహాధికారి రాయరాకుల మొగిలి హాజరై అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో గాని రాష్ట్రంలో గాని భారతీయ జనతా పార్టీ ద్వారానే పేద మధ్యతరగతి ప్రజలకు వారికి న్యాయం జరుగుతుందని అభివృద్ధి కూడా సాధ్యపడుతుందని మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారాధ్యంలో మన భారతదేశం అన్ని విధాలుగా కూడా ప్రపంచంలో ప్రథమ స్థానంలో పరిగెడుతుందని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కూడా రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాబోతుందని ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారని ఈసారి భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టాలని ఎప్పుడు ఎన్నికలు జరిగినా భారతీయ జనతా పార్టీకి అధికారంలోకి రావడానికి సిద్ధంగా ఉన్నదని అన్నారు. బూత్ 305 అధ్యక్షుడు కడారి చంద్రమౌళి,ప్రధాన కార్యదర్శి మోరే రంజిత్,బూత్ నెంబర్: 306 అధ్యక్షుడు భాసాని నవీన్, ప్రధాన కార్యదర్శి హనుమండ్ల రమేష్,బూత్ నెంబర్ 307 అధ్యక్షులు బత్తుల రాజేష్,ప్రధాన కార్యదర్శి కుసుమ అన్వేష్,బూత్ నెంబర్ 309 అధ్యక్షులు మేకల సుమన్,ప్రధాన కార్యదర్శి నాగుర్ల శ్రీకాంత్. ఈ కార్యక్రమంలో మండల ఎన్నికల సహా రిటర్న్ అధికారి ఎర్ర రాకేష్ రెడ్డి కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కానుగుల నాగరాజు బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొత్తపల్లి శ్రీకాంత్ ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉప్పు రాజు సీనియర్ నాయకులు వనం దేవరాజు బాసాని విద్యాసాగర్ బత్తుల రవి తదితరులు పాల్గొన్నారు.

## వయసేమో చిన్నది కానీ ఈ వికలాంగుడి మనసేమో పెద్దది ఘనంగా డాక్టర్ కొత్త కృష్ణవేణి జన్మదిన వేడుకలు



**-వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన ఒక మధ్య తరగతి కుటుంబానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్.....**
**వేములవాడ డిసెంబర్ 23 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామానికి చెందిన ఒక మధ్య తరగతి కుటుంబానికి చెందిన వికలాంగుడు ఓదెల నరేష్ సోమవారం రోజున డాక్టర్ కొత్త కృష్ణవేణి జన్మదినం సందర్భంగా వేములవాడలోని భీమేశ్వరాలయంలో వారి పేరు మీద అర్చన చేయించి పూజలు చేయించి తదనంతరం వేములవాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు వృద్ధులకు మతిషితం లేని వాళ్లకు వికలాంగులకు తన వంతుగా అరటి పండ్ల పంపిణీ చేసి తన గొప్ప మనసును చాటుకున్నాడు. వికలాంగుడు ఓదెల నరేష్ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా కొత్త కృష్ణ వేణి అమ్మ మీద ప్రేమాభిమానంతో సోమవారం రోజున అరటిపండ్ల పంపిణీ చేయడం జరిగింది. అమ్మ అంటే నేను ఉన్నాను తమ్ముడు నీకు అండగా అని ఎప్పుడు అంటుంది. నేను ఒక అమ్మ లాగా కన్నతల్లి లెక్క నేను కృష్ణవేణి అక్క ని భావించుకుంటాను గత 4 సంవత్సరాలనుండి వారి బర్త్ డే సందర్భంగా చాలా సంతోషంగా ఉంది. వారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాడు మధ్యతరగతి వికలాంగుడు ఓదెల నరేష్.

# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం..



**-జాతీయ రైతు దినోత్సవం శుభాకాంక్షలు...**
**-హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్...**
**జమ్మికుంట, డిసెంబర్ 23( మన వార్త ప్రతినిధి):**

వ్యవసాయంలోనే సాయం ఉందని,రైతు శ్రేమే పరిశ్రమ అని అలాంటి వ్యవసాయం చేసే ప్రతి రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి వొడితల ప్రణవ్ అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా రైతాంగానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో రైతులతో కాసేపు మాట్లాడారు,ప్రణవ్ కు రైతులు నాగలిని బహుకరించారు. గతంలో కంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలం నుండి రైతుల సంక్షేమానికి కృషి చేసిందని దాంట్లో భాగంగానే దేశంలో ఏ ప్రభుత్వం చేయనటువంటి విధంగా రైతులకు రుణమాఫీ చేసి వారి రుణాన్ని తీర్చుకుందని,అలాగే సన్న రకాలు వేసిన ప్రతి రైతుకు మద్దతు ధరతో పాటు 500 బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలబడ్డామని,అంతేకాకుండా వచ్చే సంక్రాంతి నుండి గతంలో ఇబ్బడి ముబ్బడిగా ఇచ్చినటువంటి రైతుబంధు నిధులను పక్కదారి పట్టకుండా రైతు భరోసా పేరుతో పక్కగా ఇస్తున్నామని అన్నారు. రైతులకు నాణ్యమైన కరెంట్ ఇచ్చి వారికి బాసటగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు,నాయకులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**-మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ...**
**ఇల్లంతకుంట డిసెంబర్: 23 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాలకు చెందిన 48 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆయన పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా అర్హులైన పేదలకు లబ్ధి చేకూర్చాలన్నదే తమ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అనంతరం మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఆడపిల్లల తల్లిదండ్రులకు ఆర్థికంగా ఆదుకుంటున్నామన్నారు. ఈ పథకం ద్వారా అందిస్తున్న "లక్షా" 116,రూపాయల సాయం వారి ఆర్థిక అవసరాలను కొంత మేరకు తీర్చగలుతున్నదని ఆయన చెప్పారు. ప్రభుత్వం అందించే సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల తహసీల్దార్ ఎంఏ ఫారుఖ్,మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బి.రాఘవరెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య-మహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ ఎలగందుల ప్రసాద్,మాజీ మండల పరిషత్ అధ్యక్షుడు పసుల వెంకటి,పార్టీ నాయకులు అంతగిరి వినయ్ కుమార్,గుండ్రెడ్డి భరత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కుల మతాలకతీతంగా సూర్యాపేట జిల్లా టీజేఏ ప్రెస్ క్లబ్ నందు ఘనంగా క్రిస్మస్ వేడుకలు




**హుజూర్ నగర్ డిసెంబర్ 23 మనవార్త**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ (టిజేఏ) ప్రెస్ క్లబ్ లో సోమవారం సాయంత్రం కొత్తపల్లి మధుసూదన్, కొత్తపల్లి కుమార్ భీమపంగు వెంకటేశ్వర్లు బయ్యారపు రవీందర్, కొమ్ము మహేష్ ల ఆధ్వర్యంలో మినీ క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి క్రిస్మస్ కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీజేఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ కుల మతాలకతీతంగా జర్నలిస్టులు అందరూ కలిసి క్రిస్టమస్ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నవాబ్ జానీ, నందిగామ నాగేందర్ కోల్లోజు నాగేంద్రా చారి కొండమీది నరసింహ రావు, పెందుర్తి సతీష్ సునీల్ కుమార్ షేక్ నాగుల్ మీరా కంటూ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్న ఉచిత క్యాంపులు



**డిసెంబర్ 23 మన వార్త ప్రతినిధి**

ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ జర్పుల రాధాకృష్ణ మెమోరియల్. గంప లక్ష్మయ్య గుప్తా చారిటబుల్ ట్రస్ట్ కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండల పరిధిలోని కర్కల్ పహాడ్ గ్రామంలో ఉప్పల చారిట్రబుల్ ట్రస్ట్ మరియు జర్పుల రాధాకృష్ణ మెమోరియల్ ట్రస్ట్ %ు% గంప లక్ష్మయ్య గుప్త చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిభిరం డాక్టర్ ఉప్పల అఖిల్, డాక్టర్ ఉప్పల అనిల్,డాక్టర్ భావన, ప్రారంభించి స్వయంగా 155 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మండల మాజీ జడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్, పిఎసిఎస్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా. మాజీ సర్పంచ్ వెంకోబ, ఎంపీటీసీ లచ్చిరామ్ నాయక్ మాట్లాడుతూ మా గ్రామం మరియు చుట్టుపక్కల ఉన్న తాండల నుంచి దూర ప్రాంతాలకు వెళ్లే వారికి ఈ వైద్య శిభిరం చాలా ఉపయోగం అలాగే మా కడ్తాల్ మండలంలో ప్రభుత్వ దవాఖాన లేక ప్రజలు,పేదవారు ఇబ్బందులు పడుతున్న సమయంలో ఈ ట్రస్ట్ ల ద్వారా ఉచిత వైద్య శిబిరం గ్రామస్థులు అదృష్టంగా భవిస్తూ ఉప్పల వెంకటేష్ ఉచితంగా మందులు ఇవ్వడం గొప్ప అని కొనియాడారు అదేవిధంగాగ్రామస్థులు,మహిళలు, యువకులు, ఉప్పల వెంకటేష్ కి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో యాదయ్య,మహేష్,మైలారం రాజు,అర్జున్,బుచ్చిబాబు, వగ్గు మహేష్,సూరిగిమల్ల శేఖర్,తుడుం శ్రీశైలం,ఈరయ్య,శ్రీను,వెంకటయ్య,వడ్డే విరయ్య,నరేందర్, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా 2000 బ్యాచ్ కానిస్టేబుళ్ల సిల్వర్ జూబ్లీ వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 23 (మన వార్త ప్రతినిధి)**

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 2000 బ్యాచ్ నందు భర్తీ అయిన కానిస్టేబుల్ ఆఫీసర్స్ నిన్న అనగా 22.12.2024 ఆదివారం నాడు పాల్వంచ పెద్దమ్మ గుడి వద్ద గల విజయ్ కృష్ణ ఫంక్షన్ హాల్ నందు విధులలో చేరి 25 సంవత్సరాలు ముగిసిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలను జరుపుకున్నారు. 2000 సంవత్సరంలో కానిస్టేబుల్స్ గా భర్తీ అయ్యి ప్రస్తుతం వివిధ స్థాయిలో విధులు నిర్వర్తిస్తున్న ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన అందరూ ఈ వేడుకలలో పాల్గొని తమ గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనం లో భాగంగా కొన్ని తీర్మానాలను చేసుకున్నారు. 2000 సంవత్సరంలో కానిస్టేబుల్ ఆఫీసర్ గా భర్తీ అయిన ప్రతి ఒక్కరి జీతం నుండి ప్రతి నెల 500 రూపాయలను జమ చేస్తూ ఒక సొసైటీ ని ఏర్పాటు చేయడం జరిగింది. 2000 బ్యాచ్ నకు చెందిన ఎవరికైనా తీవ్ర అనారోగ్య సమస్యలు తలెత్తినా,ఎవరైనా రోడ్డు ప్రమాదానికి గురైనా మరియు మరణించిన వారికి ఆర్థిక సాయం అందించేందుకు వీలుగా ఈ సొసైటీని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో సుమారుగా 90 మంది సభ్యులు పాల్గొనడం జరిగింది.

## ప్రజలకు న్యాయం చేయడానికి గ్రీవెన్స్ డే కార్యక్రమం



**-గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 23 ఫిర్యాదులు స్వీకరణ..**
**-ఎస్పీ అఖిల్ మహాజన్..**
**ఇల్లంతకుంట డిసెంబర్: 23 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**

రాజన్న సిరిసిల్ల జిల్లా: ప్రజల వద్ద నుండి పిర్యాదులు స్వీకరించి ప్రతి పిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం10 గంటల నుండి 3గంటల వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ గ్రీవెన్స్ డే కార్యక్రమనికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 23 ఫిర్యాదులు స్వీకరించి ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా పరిష్కరించాలని ఆదేశించారు. భూ తగాదాలు,ఆస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం,నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటూ బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని సూచించారు. గ్రీవెన్స్ డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిస్తున్నామన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు,నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## పి.వి సేవలు చిరస్మరణీయం..



**జమ్మికుంట, డిసెంబర్ 23( మన వార్త ప్రతినిధి):**

మాజి ప్రధాని పి.వి నరసింహారావు వర్ధంతి సందర్భంగా యూత్ కాంగ్రెస్ నాయకులు పీవీ నరసింహారావు కు ఘనంగా నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ ఆదేశాల మేరకు,యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పట్టణంలోని గాంధీ చౌరస్తా లో మాజి ప్రధాని పి.వి నరసింహారావు చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూబీ దేశానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. పివి నరసింహారావు దక్షిణ భారతదేశం నుంచి తెలుగువారిగా దేశానికి మొట్టమొదటి ప్రధానిగా విశేష సేవలు అందించిన ఘనత పి.వి కే దక్కిందన్నారు. ముఖ్యమంత్రిగా ఎన్ని ఇబ్బందులు ఎదురైన ముఖ్యమంత్రి పదవి త్యాగం చేయాల్సి వస్తుందని తెలిసి కూడా అనేక సంస్కరణలు తీసుకొచ్చి,ముఖ్యంగా భూసంస్కరణలతో లక్షలాది మంది పేదలకు భూములు అందేలా కృషి చేసిన గొప్ప చరిత్ర ఆయనది అని చెప్పారు. భారతదేశం తీవ్రమైన ఆర్థిక సంక్షోభానికి గురైన సందర్భంలో, ప్రధానిగా బాధ్యతలు చేపట్టి దేశ చరిత్రలో గొప్పగా ఆర్థిక సంస్కరణలను అమలు చేసి, దేశ ఆర్థిక పరిస్థితుల్ని గాడిలో పెట్టిన గొప్ప నాయకుడు అని అయన చేసిన సేవలను కొనియాడారు. పీవీ సేవల్ని వారి ఆలోచన విధానాలను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ముందుకు తీసుకెళ్తామని ముందు తరాలకు తెలియజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలోబీ తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు అన్నం ప్రవీణ్, జమ్మికుంట మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బుడిగె శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు సాగర్, ప్రధాన కార్యదర్శి బీజిగిరి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేల్పుల ప్రశాంత్, రాజేందర్, రాజు, జావిద్, అంజి, రాజ్ కుమార్, వంశీ, మహేష్, నభి, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైతునేస్తం అవార్డుకు జమ్మికుంట మహిళా ఎంపికయ్యారు..



**జమ్మికుంట, డిసెంబర్ 23( మన వార్త ప్రతినిధి):** తుమ్మేటి రఘోత్తమ రెడ్డి - రైతునేస్తం పురస్కారానికి జమ్మికుంటకు చెందిన పుల్లూరి రాజ్యలక్ష్మి ఎంపికయ్యారు. 2021 నుంచి రైతున్నేస్తం ఫౌండేషన్ వారు ఈ అవార్డును ప్రధానం చేస్తున్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో మిద్దెతోటలు, పెరటి తోటలు చేస్తూ ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్న వారికి ఈ అవార్డులు ప్రదానం చేస్తున్నారు. విషరసాయానిక ఎరువులు,పురుగుమందులు వాడని ఆహార దినుసులు, కూరగాయలు, ఆకుకూరలు పండించడాన్ని రైతూనేస్తం ప్రోత్సహిస్తున్నది. గత 10 సంవత్సరాలుగా తుమ్మేటి రఘోత్తమ రెడ్డి మిద్దెతోటలను పెరటి తోటలను విరివిగా ప్రచారం చేస్తున్నారు. వారి పేరున రైతు నేస్తం ఒక అవార్డును నెలకొల్పింది. సోమవారం గుంటూరు సమీపంలోని కొర్నపాడు వద్ద గల రైతు నేస్తం కార్యాలయ ఆవరణలో అవార్డు ప్రధాన కార్యక్రమం జరిగింది. ఇందులో రెండు రాష్ట్రాల నుంచి 29 మందికి మరియు బెంగుళూరుకు చెందిన ఒకరికి అవార్డులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్ర ప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సి. హెచ్ ద్వారకా తిరుమల రావు, ఐ.పి.ఎస్ విశిష్ట అతిథిగా ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ శాఖ డైరెక్టర్ దిల్లిరావు ఐ. ఏ. ఎస్, ఆత్మీయ అతిథిగా తుమ్మేటి రఘోత్తమ రెడ్డి పాల్గొన్నారు. రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్ పద్మశ్రీ అవార్డు గ్రహీత యడ్లపల్లి వేంకటేశ్వర అధ్యక్షత వహించారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 23 (మనవార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**

జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి అధికారులు పూర్తిస్థాయిలో సహకరించి టీఎస-ఐపాస్, టీప్రైడ్ కింద అర్హమైన పరిశ్రమలకు ఏ మాత్రం ఆలస్యం చేయకుండా అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ అధ్యక్షతన టీఎస్ -ఐపాస్, జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ సమావేశాన్ని అధికారులతో కలిసి నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. పరిశ్రమల స్థాపనకు జిల్లా ఎంతో అనుకూలంగా ఉందని, దీంతో పెట్టుబడులు పెట్టి పరిశ్రమలను స్థాపించేందుకు పారిశ్రామికవేత్తలు ముందుకు వస్తున్నారన్నారు. వారికి అన్ని రకాల అర్హతలుంటే త్వరితగతిన అనుమతులివ్వాలని సూచించారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా టీఎస్ -ఐపాస్, టీప్రైడ్ కింద పీఎం ఈజిపి, పీఎం ఎఫ్ఎంఈ, ముద్ర రుణాలు వంటి పథకాలు మరియు డీఆర్డీఏ ద్వారా మహిళలను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా పరిశ్రమలు స్థాపించాలన్నారు. టీ ప్రైడ్ పథకం ద్వారా 35% మరియు 45% సబ్సిడీ పొందవచ్చు అన్నారు. అలాగే టీఎస్ ఐ-పాస్ కింద పరిశ్రమలకు కావాల్సిన వివిధ అనుమతులు మంజూరు, పురోగతిని కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లాలో మినీ రైస్ మిల్ లు, చేపల పెంపక యూనిట్లు, ఆయిల్ ఫార్మ్స్, మేజ్ పరిశ్రమలు, కులవృత్తులకు చేయూత, రవాణా వాహనాలు తదితర పరిశ్రమంలో జిల్లా లో ఏర్పాటు చెయ్యాలని తద్వారా గిరిజనులు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలన్నారు. అదేవిధంగా అశ్వాపురం భారజాల కర్మాగారం అణు జల ఉత్పత్తి అనంతరం మిగిలిన నీటిని వృధాగా వదిలేస్తున్నారని, ఆ నీటిలో ఎంతో పోషక విలువలతో కూడుకుని ఉంటాయి కాబట్టి ఆ నీటి ఉపయోగంతో మినరల్ వాటర్ ప్లాంటును స్థాపించడం ద్వారా స్థానిక గిరిజనులు అభివృద్ధి చెందవచ్చు అన్నారు. అదేవిధంగా కర్మగారంలో ఫ్లై యాష్ ను ఉపయోగంతో ఇటుకల తయారీ పరిశ్రమలను నెలకొల్పటానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం గిరిజనులకు అందించే రుణాల పైన అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి తిరుపతయ్య, ఐపిఓ పృథ్వి, జిల్లా ఫైర్ అధికారి క్రాంతి కుమార్, జిల్లా మైనింగ్ అధికారి దినేష్, ఎల్ డి ఎం రామ్ రెడ్డి, గ్రౌండ్ వాటర్ డిపార్ట్మెంట్ అధికారి రమేష్ మరియు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 78 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన కల్వకుర్తి ఎమ్మెల్యే



తలకొండపల్లి మండల కేంద్రము లోని దేవకి గార్డెన్లో తలకొండపల్లి మండలానికి చెందిన వివిధ గ్రామాల కల్యాణ లక్ష్మి, షాది ముబారక్ లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. మండలంలోని మొత్తం 78 మంది లబ్ధిదారులకు గాను ?7809048/- రూపాయలు అక్షరాల 78 లక్షల 9 వేల 48 రూపాయల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ కాన్నటువంటి అర్హులైన రైతులకు రుణమాఫీ తప్పక చేస్తామని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలపడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాటగీత నరసింహ ముదిరాజ్ ,వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, పీసీసీ సభ్యులు ఐల శ్రీనివాస్ గౌడ్, పీసీసీ కిసాన్ సెల్ కార్యదర్శి డి మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,సింగల్ విండో చైర్మన్ గట్ల కేశవరెడ్డి, ఎమ్మార్వో, ఎంపీడీవో, ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,అజీమ్ అంజయ్య గుప్తా శ్రీనివాస్ రెడ్డి శామ్ మాజీ ఎంపీపీ లక్ష్మీ దేవి రఘు రాములు,,మాజీ ఎంపీటీసీలు మాజీ సర్పంచులు,మాజీ ఉపసర్పంచ్లు, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, లబ్ధిదారులు, కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద మొత్తంలో పాల్గొనడం జరిగింది.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రిని వెంటనే భర్తరఫ్ చేయాలి



**-సూర్యాపేట జిల్లా మాదిగ జర్నలిస్టుల ఫోరమ్..**
**హుజూర్ నగర్ డిసెంబర్ 23 మన వార్త**

కేంద్ర హోంశాఖ మంత్రి అమీషా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలపై ఖండిస్తూ మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ ప్రెస్ మీట్ ద్వారా తీవ్రంగా ఖండించిది. సోమవారం సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ లో ఎంజేఎఫ్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు మాట్లాడుతూ అంబేద్కర్‌ను కించపరిచేలా దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంబేద్కర్‌ను అవమానిస్తే దేశం సహించబోదన్నారు. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మతోన్మాద మంత్రికి బుద్ధి ప్రసాదించాలని వారు ఎద్దేవా చేశారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పి తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి నాగరాజు జిల్లా ఎంజేఎఫ్ అధికార ప్రతి నిధి దేవపంగు బాబు మాదిగ, జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ మాదిగ,నేలమరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం,విద్య పై ప్రత్యేక చొరవ చూపాలి మంత్రి సీతక్క




**ములుగు డిసెంబర్ 23 మనవార్త**

జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలయ్యే ప్రతి పథకం సకాలంలో లబ్ధిదారులకు అందేలా అధికారులు చూడాలని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అధికారులను ఆదేశించారు. గ్రామీణ అభివృద్ధి, రోడ్ల భవనాలు, జిల్లా పరిషత్ , గ్రామీణ తాగునీటి సరఫరా, విద్యుత్, వ్యవసాయ, విద్య, వైద్యం, ఆరోగ్యం, మహిళా శిశు సంక్షేమం నీటిపారుదల తదితర శాఖల ద్వారా జిల్లాలో అమలు చేస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం (ఎంజిఎన్ఆర్జిఎస్), నేషనల్ ఫుడ్ సేఫ్టీ (ఎన్ ఎఫ్ ఎస్), నేషన్ సోషల్ అసిస్టెంట్ ప్రోగ్రాం (ఎన్ఎస్ఏపి), దీన్ దయాల్ ఉపాధ్యాయ అంత్యోదయ యోజన (డిడిఏవై), దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్ యోజన ( డి డి యు జి కే వై), స్వచ్ఛ భారత్ మిషన్, గ్రామీణ్ (ఎస్ బి ఎం జీ), ప్రధానమంత్రి క్రిషి సించాయి యోజన, తదితర పథకాల పురోగతి పై కూలంకషంగా సమీక్షించారు. ప్లాస్టిక్ వాడకం చేయడం వల్ల ప్రాణాలు పోతాయని, చెట్లను నాటడం వలన ప్రాణాలు నిలుస్తాయని ప్రతి ఒక్కరు చెట్లను కాపాడి పర్యావరణాన్ని రక్షించుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ జిల్లాలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులు అంకిత భావంతో పనిచేస్తూ జిల్లా అభివృద్ధికి సహకరించాలని అన్నారు. భద్రాచలం నియోజక వర్గం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై సంబంధిత శాఖల అధికారులు గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు వివరించాలని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని ఉద్దేశంతో 2 లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేసిందని,రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుకు చర్యలు తీసుకుంటున్నామని అని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో వివిధ శాఖల ద్వారా అమలవుతున్న పనుల పురోగతిలో అధికారులంతా సమన్వయంతో పని చేస్తూ ప్రగతి పనులు వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశం లో జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జీ (రెవెన్యూ), సంపత్ రావు (స్థానిక సంస్థలు), ఆర్డీఓ వెంకటేష్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టు లో ఘనంగా పీవీ వర్ధంతి...



**కరీంనగర్ డిసెంబర్ 23 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )**

కరీంనగర్ జిల్లా కోర్టు లో కరీంనగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం దివంగత భారత మాజీ ప్రధాని పీవీ నర్సింహారావు వర్ధంతి నిర్వచించారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పీవీ రాజ్ కుమార్, బేతి మహేంధర్ రెడ్డి పీవీ నర్సింహారావు చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతు పీవీ దేశానికి చేసినసేవలను కొనియాడారు. కార్యక్రమం లో సీనియర్ న్యాయవాదులు, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రైతులకు సన్మానం



**గజ్వేల్ డిసెంబర్ 23(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో సోమవారం జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ ఆధ్వర్యంలో రైతులకు సన్మానం చేసి లయన్స్ క్లబ్ మెమెంటో అందజేశారు, ఈ సందర్భంగా గోలి సంతోష్ మాట్లాడుతూ రైతు లేనిదే రాజ్యం లేదని, ఎండా వాన చలికి తట్టుకొని కష్టపడి పంటను పండిస్తూ మనకు అందిస్తున్న రైతులకు అందరం రుణపడి ఉండాలని, జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలువురు రైతులను సన్మానించడం జరిగిందని అన్నారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ అధ్యక్షులు మల్లేశం గౌడ్, లయన్ నేతి శ్రీనివాస్, లయన్ సంజయ్ గుప్తా, లయన్ దొంతుల సత్యనారాయణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మారుమోగుతున్న శ్రీరాజరాజేశ్వర స్వామి వారి క్షేత్రం



**వేములవాడ డిసెంబర్ 23 (మన వార్త ప్రతినిధి దెబ్బట్టి ప్రవీణ్ )** దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడలోని శ్రీరాజరాజేశ్వరస్వామి వారి క్షేత్రం సోమవారం కావడంతో భక్తజనసంద్రంగా మారింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి భారీగా తరలి తరలివచ్చిన భక్తులతో అలయం రద్దీగా మారింది. క్యూలైన్లు, ఆలయ పరిసరాలు కిక్కిరిసి పోయాయి. ఆలయం శివనామస్మరణతో మార్మోగింది. ఎటు చూసినా భక్తుల కోలాహలం నెలకొంది. స్వామి వారి దర్శనానికి దాదాపు మూడు గంటలు పట్టింది. ఆలయ ధర్మగుండం భక్తజన సందోహంగా మారింది. ధర్మగుండంలో పుణ్య స్నానాలాచరించిన భక్తులు రాజ న్నను దర్శించుకున్నారు. స్వామివారికి ప్రీతిపాత్రమైన కోడె మొక్కులను కుటుంబ సమేతంగా చెల్లించుకుంటున్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టై బెల్టులు అందజేత




**గజ్వేల్ డిసెంబర్ 23(మన వార్త ప్రతినిధి జీ మురళి)** సిద్దిపేట జిల్లా గజ్వేల్ మండలం బూరుగుపల్లి ప్రభుత్వ పాఠశాలలో సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు టై బెల్టులు, ఇంగ్లీష్ ల్యాబ్ మెటీరియల్, స్పోకెన్ ఇంగ్లీష్ బుక్స్ అందజేశారు ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం కిష్టారెడ్డి, పాఠశాల అధ్యాపకుడు, లయన్స్ క్లబ్ పాస్ట్ ప్రెసిడెంట్ టీచర్ సత్యనారాయణ మాట్లాడుతూ, మానవ సేవే మాధవసేవ అని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం బుక్స్ మరియు బుక్స్ మెటీరియల్ అందజేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు, లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో బూరుగుపల్లి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు, టై బెల్టులు మరియు బుక్ మెటీరియల్ అందజేయడం అభినందనీయమని లయన్స్ క్లబ్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్, లయన్ సంజయ్ గుప్తా, లయన్ నేతి శ్రీనివాస్, లయన్ పరమేశ్వర చారి, లయన్ మల్లేశం గౌడ్, లయన్ దొంతుల సత్యనారాయణ, టీచర్లు శ్రీనివాస్, అర్జున్, శ్రీనివాస్ రెడ్డి, అబ్దుల్ రఫీఖ్, కవిత, లక్ష్మీ ప్రసన్న, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు రోజులుగా తొలగని చెత్త

**-శ్వాన తీసుకోవడానికి ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు..**



**జహీరాబాద్, డిసెంబర్ 23 (మన వార్తా):** రెండు రోజులుగా చెత్తను తొలగించకపోవడంతో ప్రయాణికులు ముక్కులు మూసుకుని వెళుతూ ఇబ్బందులు పడుతున్నారు. జహీరాబాద్ బస్ స్టాండ్ ఆవరణలో రెండు రోజుల క్రితం ఊడ్చి కుప్పగా వేసిన చెత్తను తొలగించక పోవడంతో బస్ స్టాండ్ ఆవరణలో ప్రయాణికులు శ్వాస తీసుకోవడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మొదలే చలికాలం కావడంతో జలుబు, దగ్గు, శ్వాసకోశ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు, ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యంతో మరింత ఎక్కువ అనారోగ్యాలకు గురవుతున్నారు. చెత్త విషయమై ఆర్టీసి డిపో మేనేజర్ ను సంప్రదించగా, మీటింగులో ఉండి గమనించలేక పోయామని చెత్తను రేపు తొలగింపజేస్తామని సమాధానం ఇచ్చారు.

## శ్రీ చైతన్య పాఠశాల లో ఘనంగా జాతీయ రైతు దినోత్సవం



**లక్షెట్టిపేట ( మన వార్త రిపోర్టర్ మధు చారి)** విద్యార్థులు చిన్న నాటి నుండే రైతుల కష్టాలపై అవగాహన కలిగి ఉండాలని శ్రీ చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ అశ్విని పేర్కొన్నారు. సోమవారం లక్షెట్టిపేట లో నీ శ్రీ చైతన్య పాఠశాలలో రైతు కష్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులు తల్లిదండ్రులు, వారి కష్టాలు తెలుసు కున్నప్పుడే తమ గమ్యాన్ని నిర్దేశించు కుంటారున్నారు. కష్టం విలువ తెలిసిన వారు మాత్రమే ఉన్నత లక్ష్యాలను చేరుకునేలా కష్ట పడుతారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మోకు దెబ్బ గజ్వేల్ మండల అధ్యక్షుడిగా భరత్ గౌడ్ నియామకం




**గజ్వేల్ డిసెంబర్ 23(మన వార్త ప్రతినిధి జీ మురళి)** గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ గజ్వేల్ మండల అధ్యక్షుడిగా వేముల భరత్ గౌడ్ నియామకమయ్యారు, సోమవారం చేగుంట మండలం కర్నాల్ పల్లి రేణుక ఎల్లమ్మ దేవాలయం వద్ద గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్రస్థాయి సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముత్యం నర్సింలు గౌడ్ ఆధ్వర్యంలో వేముల భరత్ గౌడ్ కు గజ్వేల్ మండల అధ్యక్షుడిగా నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా ముత్యం నర్సింలు గౌడ్ మాట్లాడుతూ, గౌడ కులస్తులు సంఘటితం కావాలని మన హక్కులు కాపాడుకోవడం కోసం ఐకమత్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని, నూతనంగా ఎన్నికైన భరత్ గౌడ్ కు అభినందనలు తెలిపి గౌడ సమాజం కోసం పనిచేయాలని సూచించారు, అనంతరం భరత్ గౌడ్ మాట్లాడుతూ నామీద నమ్మకంతో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ గజ్వేల్ మండల అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో జాతీయ జనరల్ సెక్రెటరీ సిద్ధిరాములు గౌడ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండాపురం బాలరాజ్ గౌడ్, గౌడ జన హక్కుల పోరాట సమితి మోకు దెబ్బ రాష్ట్ర వర్కింగ్ మహిళా ప్రెసిడెంట్ బాలగోని రేఖ గౌడ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు పచ్చిమట్ల స్వామి గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# వాసవి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ



**డిసెంబర్ 23 మనవార్త ప్రతినిధి** కల్వకుర్తి పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవి దేవాలయం లో ఉదయం 10 గంటలకు వాసవి సేవా ట్రస్ట్ 2025 క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. అనంతరం క్యాలెండర్లో ప్రకటనలు ఇచ్చిన వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ట్రస్ట్ అధ్యక్షులు కొండూరు గోవర్ధన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా దేవాలయ ట్రస్ట్ చైర్మన్ జూలూరి రమేష్ బాబు హాజరయ్యారు. కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శివ్వ జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, కోశాధికారి నారాయణరాజు, సత్యసాయి మందిర్ చైర్మన్ గుబ్బ ఈశ్వరయ్య, దాచేపల్లి శ్రీనివాసులు, ట్రస్ట్ సభ్యులు కల్వ రమేష్, సంబు వెంకటరమణ,అకుతోట రవి, పాపిశెట్టి శ్రీనివాసులు, వీరబొమ్మ గౌరయ్య,పోల శ్రీనివాసులు, కొండూరు కృష్ణయ్య,చిదిరె శ్రీనివాస్, బచ్చుమురళి,కల్మిచర్ల గోపాల్, వీరమల్ల వేణుగోపాల్, దొంతు చంద్రమోహన్, వీరమల్ల పాండు, చామల చంద్రశేఖర్, దాచేపల్లి తిరుపతయ్య, దొంతు శ్రీనివాసులు, గందే రవి, మారం రాకేష్,కల్వఆంజనేయులు,దాచేపల్లి మనోహర్, కొరివి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 73వ సేవా కార్యక్రమం




**గజ్వేల్ డిసెంబర్ 23(మన వార్త ప్రతినిధి జీ మురళి)**గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ లోని క్యాసారం 2 వ వార్డు కి చెందిన వడ్యారం బాలచంద్రం భార్య శ్రీలత మరియు పిల్లలు కుమారుడు 4వ తరగతి కూతురు 3వ తరగతి ప్రభుత్వ పాఠశాల లో చదివిస్తున్నారు రోజు వారి కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. రెండు నెలల క్రితం ఇంట్లో కుటుంబం తో కలిసి బాలచంద్రం నిద్రిస్తుండగా పాము కాటు తో పరిస్థితి విషమించగా గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రి తర్వాత % లక్ష్మక్క పల్లి ఆసుపత్రిలో ట్రీట్మెంట్ చేపించగా అక్కడ కూడా పరిస్థితి విషమించి చనిపోయారని కుటుంబ సభ్యులు తెలిపారు. బాల చెంద్రం కుటుంబానిని ఆర్థిక భరోసాగా ఇవ్వాలని క్యాసారం గ్రామానికి చెందిన భాస్కర్ గ్రామస్తుడు మన చెలిమి ఫౌండేషన్ సభ్యులు తులసి దాస్ ద్వారా వివరాలు తెలుపగ ఈ రోజు బాలచంద్రం గారి భార్య శ్రీలత. మరియు వారి పిల్లలకు భరోసాగా చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3500/ నిత్యావసర సరుకులు మరియు 11500 నగదును మొత్తంగా %=o%15000 విలువ అందచేయటం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షులు మంగిలిపల్లి కిరణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి చేపూరి సంతోష్, మజీ అధ్యక్షులు గుర్రమ్ తులసీ దాస్ , గుంటుకు శ్రీనివాస్, టెంట్ నర్సింలు, గంగిశెట్టి రమేష్,నాగపూరి రమేష్,పెదూరి శ్రీనివాస్, ఇబ్రహీం ,పిట్ల ఆంజనేయులు యాట ఆంజనేయులు, క్యాసారం గ్రామం భాస్కర్ మరియు గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాలు




**గంభీరావుపేట డిసెంబర్ 23 మన వార్త ప్రతినిధి** గ్రామీణ ప్రాంత ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడానికి కమ్యూనిటి పోలీసింగ్ లో భాగంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృత కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని,అందులో భాగంగా జిల్లా కేంద్రానికి సుదూర ప్రాంతల్లో ఉండే ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ఉ చిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సోమవారం రోజున గంభీరావుపేట్ మండలం లింగాన్నపేట(ఎర్రషేలక తండా)లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో అశ్వినీ హాస్పిటల్ వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ముఖ్య అతిధిగా హాజారై ప్రారంభించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. జిల్లా కేంద్రానికి సుదూర ప్రాంతాల్లో ఉండే ప్రజల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని వారికి సత్వరమే వైద్యం సేవలు అందించడమే లక్ష్యంగా ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేసి నిపుణులు అయిన డాక్టర్ల బృందం ఆధ్వర్యంలో కంటి, దంత, గైనకాలజిస్ట్, న్యూరో, జనరల్ ఫిజీషియన్ , జనరల్ సర్జన్ ,అర్థోపెడిక్, పిల్లల వైద్య నిపుణులు, ఊపిరితిత్తుల వైద్య నిపుణులు ముందుగా వైద్య పరీక్షలు నిర్వహించి అనంతరం చికిత్సలు అందించడాం జరిగిందని,ఆరోగ్య పరీక్షల అనంతరం అవసరమైన వారికి మెరుగైన చికిత్స కోసం పెద్ద ఆసుపత్రికి తరలించే ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు పోలీస్ సేవలు మరింత దగ్గర అవ్వడానికి పోలీస్ ఉన్నది ప్రజా భద్రత కోసమే అనే నమ్మకం కలగడం కోరకు కమ్యూనిటీ పోలిసింగ్ లో భాగంగా వివిధ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అందులో భాగంగా గతంలో వీర్నపల్లి,రుద్రంగి మండల పరిధిలోని వివిధ గ్రామాల యువతకు స్పోర్ట్స్ కిట్స్ ,ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం ఎన్నో సౌకర్యాలు మెరుగు పడ్డాయని తల్లిదండ్రులు అందరూ తమ పిల్లలను చక్కగా చదివించుకుని ప్రభుత్వం ప్రవేశపెట్టిన సౌకర్యాలను సద్వినియొగం చేసుకోవాలన్నారు. యువత చెడు మార్గాల వైపు మరలకుండా చూసుకునే బాధ్యత తల్లిదండ్రుల మీద ఉందని,గంజాయి అలవాటు పడిన వారి వివరాలు అందించాలని వారికి నిపుణులు అయిన వైద్య నిపుణుల చేత కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పటు చేసిన ఉచిత వైద్య శిబిరానికి సహకరించి బారి ఎత్తున పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేపించుకున్న ప్రజలను అభినందించిన జిల్లా ఎస్పీ ఉచిత మెగా వైద్య శిబిరానికి పిలువగానే వచ్చిన ఎల్లారెడ్డిపేట్ అశ్విని హాస్పిటల్ వైద్య బృందానికి జిల్లా ఎస్పీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సి.ఐ శ్రీనివాస్ గౌడ్, ఎస్.ఐ శ్రీకాంత్, వైద్య నిపుణులు, గ్రామ ప్రజలు , సిబ్బంది పాల్గొన్నారు.

### సింగరేణి సెంట్రల్ వర్క్ షాప్ సొసైటీ ఎన్నికల్లో టీబీజీకేఎస్ అభ్యర్థి విజయకేతనంవేముల శైలేష్ కిరణ్

# డైరెక్టర్ గా ఎన్నిక. విజేత ను అభినందించిన ఎంపీ వద్దిరాజు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 23 (మన వార్తా ప్రతినిధి)** సింగరేణికి చెందిన కొత్తగూడెం కార్పొరేట్ ఏరియాలోని సెంట్రల్ వర్క్ షాప్ ఉద్యోగుల సహకార పొదుపు సంఘం ఎన్నికలు సోమవారం జరిగాయి. హోరాహోరీగా జరిగిన ఈ ఎన్నికల్లో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) అభ్యర్థిగా వేముల శైలేష్ కిరణ్ పోటీలో నిలిచారు. అందరి అంచనాలకు మించి ఎన్నికల్లో టీబీజీకేఎస్. అభ్యర్థి అత్యధిక మెజార్టీతో సొసైటీ డైరెక్టర్ గా ఎన్నికయ్యారు. వర్క్ షాప్ క్రెడిట్ సొసైటీ డైరెక్టర్ గా ఎన్నిక్కై గులాబీ జెండాను రెపరెపలాడించిన శైలేష్ కిరణ్ ను రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అభినందించారు. ఉద్యోగుల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా వారికి సొసైటీ ద్వారా మెరుగైన సేవలు అందించాలని ఎంపీ రవిచంద్ర కోరారు.